

# శ్రీకృష్ణస్తుతి

ఏవేదంబుల్పఠియింపగాలేదు వేదవేద్యుండవైన నిన్వీక్షింపగా
నీ నిత్యగుణ నామ సంకీర్తనేదప్ప వేరొండేమియుండెలియ
నీటన్ముంచిన పాలముంచినా నీదేభారమయా నందనందనా!!

గోలోకమున్వీడి,దేవకీనందనుండవై భూలోకమున్ చేరి
మధురన్వీడి వ్రేపల్లెకున్ చేరి, యశోదానందనుండవై వర్ధిల్లి
ఆ యమునాసైకతస్థలంబులన్ గోపకాంతలగూడి కేళీవినోదంబులన్
దేల్చి, గోమందలన్విహరించి, గోవర్ధనశైలంబెల్లకెంగేలనెత్తి
ఆతపత్రమ్ముగాజేసి,గోపకులగాచి, బ్రహ్మాండంబంత నీనోటన్చూపి
మాతా యశోదకున్ దివ్యత్వంబొసంగిన వసుదేవాత్మజ వాసుదేవా!
నీ అనంతలీలలన్ జగతికే మంగళంచేకూర్చు అనంతశయనా!
వందనాలివె శతకోటి నీకయ్య విశ్వేశా!!

తులసీ వకులాది సుగంధసుమమాలలన్ నిన్పూజించి
పాపముల్పోకార్చు నీపాదపదంబులన్సేవించి, నీదివ్యనామావళులె
నోరారకీర్తించి, మనసారధ్యానించి, నిన్నెగొల్తు ననన్యభక్తియుక్తులన్,
నీదాసానుదాసుండగానెంచి నాసంచితపాపముల్హరియించి
నన్నేలుకోవయ్యా! నీరజదళనయనా !నారాయణా లక్ష్మీనారాయణా!!

*నేటి "శ్రీకృష్ణాష్టమి" పర్వదిన సందర్భమున*
*ఆ పద్మనాభుని పదపద్మములకు సమర్పన*

పుట్రేవు వెంకట్రామయ్య

04/09/2007